గంగోత్రి పెదకాకాని వారి





# శ్రీ గురు రాఘవేంద్ర చరితం

రచన : విద్యాధర్ మునిపల్లె

దర్శకత్వం : నాయుడు గోపి

# శ్రీగురురాఘవేంద్రచరితం

పద్యనాటకం


**రచయిత**

మునిపల్లె విద్యాధర్

బి1/72, 2వ లైను, పాతపట్టాభిపురం, గుంటూరు - 522006

సెల్: 85229 90888


| పాత్రలు | | పాత్రధారులు |
|---|---|---|
| 1. సుధీంద్రతీర్థులు | : | |
| 2. వేంకటనాథుడు, రాఘవేంద్రస్వామి | : | ఉదయగిరి నగధర్ |
| 3. శ్యామసుందరుడు, ప్రాణేశాచార్యుడు | : | ఉల్లంగుల బ్రహ్మం |
| 4. శిష్య 1 | : | బి.నాగేశ్వరరావు |
| 5. శిష్య 2 | : | వి.వి.బి. ఆచారి |
| 6. అంజయ్య | : | సి.హెచ్.వి.ఎస్.ఎస్.ఫణికుమార్ |
| 7. వెంకన్న పంతులు | : | శ్రీరామ వెంకటేశ్వర్లు |
| 8. సిద్ధిక్ మొస్‌జిద్ ఖాన్ | : | సిహెచ్. శివకోటేశ్వరరావు |
| 9. ముల్లా 1 | : | బి.బాబూరావు |
| 10. ముల్లా 2 | : | కె.పి.రెడ్డి |
| 11. జియాఉద్దీన్ | : | పి.శివరామకృష్ణ |
| 12. అప్పణాచార్య | : | వరికల్లు సుబ్బారావు |
| 13. మూగ | : | గూడపాటి శివశంకర్ |
| 14. సరస్వతి | : | |
| 15. పంచముఖి ఆంజనేయుడు | : | |
| 16. వేదవిద్యార్థులు | : | |
| 17. | : | |
| 18. | : | |
| 19. | : | |
| 20. | : | |
| 21. | : | |
| 22. నగర సంకీర్తకులు | : | |
| 23. | : | |
| 24. | : | |
| 25. | : | |
| 26. | : | |
| 27. | : | |
| 28. | : | |

**దర్శకత్వం**

నాయుడు గోపి (గంగోత్రి)

పెదకాకాని - 522 509

గుంటూరు (జిల్లా)

సెల్: 94402 64975,99859 49459

**పద్యరచన :**

రామాద వేంకటేశ్వరశర్మ

మునిపల్లె సూర్యనారాయణ

**నేపధ్యగానం**

సంగీతం : యజ్ఞనారాయణ

తబలా: పి. శ్రీనివాస్

# ప్రార్థన

ఓం ఓం ఓం

1. వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ
   నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥

(హంసధ్వని)

2. గురు బ్రహ్మః, గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
   గురుసాక్షాత్ పరబ్రహ్మః తస్మశ్రీ గురవేనమః

(మోహన మిశ్ర)

3. ఆంగికం భువనం యశ్య - వాచకం సర్వవాఙ్మయం
   ఆహార్యం చంద్రతారాది - త్వం - వందే సాత్వికం శివం

(నాట)

4. పరబ్రహ్మ - పరమేశ్వర / పురుషోత్తమ సదానంద
   పరంజ్యోతి పరాత్పర
   పతిత పావన - స్వప్రకాశ
   వరదాయక - సకలలోక
   వాంఛిత సుఖ దాప్రమేయ
   పాహి పాహి మాం పాహి

   మధుసూధన - మదన మోహన
   మురళీధర - మేఘశ్యామ
   పాహి పాహి - మాం పాహి

# 1.వ రంగం

(అది గురుకులాశ్రమం లోపలిభాగము. ప్రభాత సంగీతము వినబడుతుండగా వేదికమీద మూలసీతారామ మూర్తులు కనిపిస్తాయి. బ్యాక్ గ్రౌండ్‌లో ఈ క్రిందిశ్లోకం వస్తుంది.)

శ్లోకం: సీతాపతే విధికరార్చిత కూర్మరాజ (భూపాలం)
భండారితో నృహరి తీర్థమునీంద్ర లబ్ధ ।
ఆనంద తీర్థముని వంశ్య యతీంద్ర పూజ్య
శ్రీమూలరామ భవతా తవ సుప్రభాతం ॥

( శ్రీ మూలరామ సుప్రభాతం మొదలవుతుండగా.....క్రమేపీ లైటింగ్ పెరుగుతూ శ్లోకం పూర్తవ్వగానే స్టేజ్ అంతా లైటింగ్‌తో నిండిపోతుంది. సుధీంద్రులవారు ఉన్నతాసనంపై ఆసీనులయి వుంటారు. నలుగురు శిష్యులు నేలపై కూర్చొని వుంటారు.)

సుధీ : నాయనలారా! మన భగవద్గీత ప్రాశశ్త్యమెట్టిదనిన (మాండ్)

సీ ॥ ససిలేక, పసలేక విసుగు – వేసట మ్రగ్గు
మనిషికి విశ్రాంతి మందిరంబు
కడలేక, ఉడివోక అదరు సమస్యకు
పూరణంబైన మేల్‌తోరణంబు
చలమిచ్చి, బలమిచ్చి, జయశుభంబులనిచ్చి
కర్తవ్యమును తెల్పు కర్మసాక్షి
కళవెల్గు, వెలకల్గు లలితమౌ పరతత్త్వ
ఘనసంపద చెలంగు జ్ఞానపేటి
సకలమైనట్టి ఉపనిషత్ సారకళిక
సత్య శివ సుందరాక్షర సరసగుళిక
భారతమునకు హృదయమై వరలు ద్యుమణి
ఖ్యాత పూతంబిల భగవద్గీతగాదె ॥

అట్టి భగవద్గీతలో శ్రీ కృష్ణ పరమాత్ములు చెప్పనే చెప్పారు. ఎప్పుడు అధర్మం చెలరేగి ధర్మానికి ప్రమాదమేర్పరచునో అప్పుడు తానవతరించి భూభారాన్ని నిర్మూలించి తిరిగి ధర్మసంస్థాపన గావించెదనని.

శ్యామ : గురుదేవా.! అన్యాయాలకు, అక్రమాలకు ఆలవాలమైన కలియుగం వల్ల భూభారం అంతకంతకూ అధికమగుచున్నది కదా.! ఇంతకన్నా పరమాత్మ అవతరణకు వేరు సందర్భముండునా.!

సుధీ : ఆయన అవతరణ అన్ని సమయములలో ఆవస్యకముండదు శ్యామసుందరా.! సమయ, సందర్భ, కాలమానాలను బట్టి నిర్ణయం జరుగుతుంది. అయితే తన లీలలను తానే ప్రదర్శించవచ్చు లేదా తన భక్తులద్వారానైనా ప్రదర్శించవచ్చు.

శిష్య1 : ఆచార్యా! భాగవతోత్తముడైన హరిని ఆయా యుగములలో ఆయా విధాలుగా పలువురు భక్తులు దర్శించి, సేవించి తరించారని మీరు వచించారు. మరి కలియుగంలో ఎలా దర్శింపగలము ఆచార్యా.!

సుధీ : మార్గము కలదు నాయనా....! అది ఏమనిన....! (నీలాంబరి)

చం : కృతయుగమందు ధ్యానమున – కేవల యజ్ఞ కళాకలాప స
త్కృతి తతి చేతనే ప్రజకు త్రేతను, సేవల వల్లనే అనా
రతమును ద్వాపరంబున హరీశుల దర్శనమౌనుగా! లస
న్మతి శ్రవణైక మాత్రనె అనంత ఫలంబు కలిన్; గ్రహింపరే ॥

శిష్య2 : గురుదేవా...! మరి ఆ హరి సంకల్పమెట్లుండెనో కదా! తనకు తానే వచ్చి తరింప చేయునో, తన భక్తుని పంపి మహిమలు ప్రదర్శించునో.. ! కలిన ధర్మమునుద్ధరించు ఆ మహాత్ముడెవరో కదా..!

సుధీ : మహిన వెలుగొందు మద్వమతము ధర్మ సంస్థాపన చేయు హరికి అత్యంత ప్రీతి పాత్రమైనది. మద్వాచార్య పరంపరాచార్యమై వెలుగొందుతున్న మద్వమతాన్ని పునరుద్ధరించుటకు, వేదాంత సామ్రాజ్య దిగ్విజయ సింహాసన మధిష్టించుటకు, మధ్వ ధర్మాన్నే పరమాత్ముని ధర్మముగా ఎరుకపరచి జగత్తును జాగృతము చేసే దివ్య గురువు మా హయాములోనే వచ్చునని శ్రీహరి ఆన అయినది. అట్టి వాడు మా శ్యామసుందరుడే అని మా అభిప్రాయం.

శిష్య2 : ద్వైతానికి, అద్వైతానికి భేదం ఏమిటి ఆచార్యా!

సుధీ : జీవుడు దేవునిలో ఏకమౌతాడని అంటుంది అద్వైతం. జీవుడు ఎన్నటికీ దేవునిలో విలీనమవ్వడని అంటుంది ద్వైతం. మనమాచరించేది మద్వాచార్యులు సూచించిన ద్వైతం.

శ్యామ : గురుదేవా! అలసత్వం, మదం, మోహం, నిలకడలేనితనం, గోష్ఠి, స్తబ్ధత్వం, అభిమానం అనే ఈ ఏడు గుణాలను విద్యార్థులకు దోషాలుగా ప్రవచింపబడ్డాయి. మరి వీటిని ఎటుల విడనాడవలెనో వివరించండి.

వేంక : విద్యార్థులు ఎవరికి వారుగా తమను తాము విమర్శించుకొనిన వారిలోని లోపములు తెలిసికొనవచ్చు. అవి పోగొట్టుకోవచ్చు.

శ్యామ : (వేంకటనాథుని వైపు చాలా సీరియస్‌గా చూస్తాడు) ఆహా.! అదే ఎలా అని అడుగుతున్నాను ఆచార్యా!

వేంక : అభయము, సత్త్వ సంశుద్ధి, దమం, స్వాధ్యాయం వంటి పలు లక్షణాలు దైవీ గుణాలని ప్రవచింపబడినవి. అట్టి గుణాలను అలవరచుకున్న విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా రూపొందుతాడు.

సుధీ : సత్యము వచించితివి వెంకటనాథా!

శ్యామ : శ్లోకం ॥ గర్భస్థితా మృతావాఽపి మూర్ఛితాస్తే సుదూషితాః । (ధన్యాశి)
న ప్రాప్తాయైః హరేర్దీక్షా సర్వదుఃఖ విమోచనీ ॥
ఈ శ్లోకార్థం సంస్కృతం తెలిసిన ఎవ్వరైనా చెప్పగలరు. కానీ విశేషార్థంతో కూడిన తగిన వివరణ ఇవ్వగలరేమో ప్రయత్నించమంటున్నా. మీరైనా సరే.!
(శ్యామసుందరుడు గర్వంగా సవాల్ విసురుతాడు)

వేంక : శ్లోకం ॥ తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా! (చారుకేసు)
ఉపదేక్ష్యంతితే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వ దర్శనః ॥

శ్యామ : నేనడిగిన ప్రశ్నకు గీతోపదేశమెందుకో.. ఆ మాత్రపు గీత మేమూ చదువుకున్నాం.

సుధీ : నువ్వు చెప్పు వెంకటనాథా.!

వెంక : ధన్యుడను ఆచార్యా! నీవు జ్ఞానమును గ్రహించవలెననిన జ్ఞానులకడకేగి వారికి వినమ్రతతో ప్రణామముచేసి,వారల సేవించి, మనసులో కపటమును విసర్జించి, సరళ బుద్ధితో ప్రశ్నించిన..

శిష్య1 : మహాత్ములా జ్ఞానమును నీకు అనుగ్రహిస్తారు..

శ్యామ : (శిష్య1 వైపు కన్నెర్ర చేసి చూస్తాడు. వెంటనే గురువుతో) ఊఁ! గురుదేవా! ఏమీ పరాభవం. నేనడిగిన ప్రశ్నకు సమాధానము తెలియకున్న మిన్నకుండవలెను. సహపాఠీనని కూడా చూడక మీ ఎదుటే..

సుధీ : సరి..సరి.. శ్యామసుందరుని ప్రశ్నకు సరైన భాష్యం రాసుకురండి. అర్థం తెలియకున్న మేమే రేపు వివరింతుము. (సుధీంద్రుడు వెళ్ళిపోతాడు. అతని వెనుకే వెంకటనాధుడు కూడా వెళ్ళబోతుండగా)

శ్యామ : మిత్రులారా! నా ప్రశ్నకు గురువుగారే ఖంగుతిన్నారు.

శిష్య1 : అవును మిత్రమా! నీ వడిగిన ప్రశ్నకు గురుపాదులే తికమకపడ్డారు. అందుకే రేపు చెప్తాను అన్నారు.

శ్యామ : ఆయనగారినే నమ్ముకొన్న కుజ్ఞాని ఒకడు భాష్యం వాడు రాసుకొస్తాడట... వాడికి అర్థం తెలియకపోతే ఈయనగారే రేపు వివరిస్తాడట. (వేంకటనాథుడు వీరిని చూసి నవ్వుకొని వెళ్ళిపోతాడు.)

శ్యామ : వాడినవ్వులోని అర్థమేంటిరా.!

శిష్య2 : అన్నీవున్న విస్తరి అణిగి వుంటుంది.., ఏమీలేనిది ఎగిరి పడుతుందని..

శ్యామ : ఆㆍㆍ!

(శ్యామసుందరుడు చాలా కోపంగా చూస్తుండగా...భయపడిపోతాడు. గొంతు తడారిపోతుండగా సవరించుకుంటూ)

శిష్య 2 : అని వాడి భావం మిత్రమా..!

శ్యామ : ఈ వెంకటనాథుడు.! (కాఫీ)

ఆవె. ఏకువోలె వచ్చి మేకువోలెను ఏవొ
పలుకు చుండె నీతి పాఠములను
మైత్రి బంధమెటిగి మాటాడ బోకుడు
కలసి యుందమికను కలిమి - బలిమి

వీడినేదో ఒకటి చేయాలి.

శిష్య2 : ఏం చేద్దామని.

శ్యామ : వెర్రి వెంగళాయిని చేద్దామని. అందుకేగా వాడి ఊహకందని శ్లోకాన్ని ప్రయోగించింది. అసలు సుధీంధ్రుడు గురు పదవికే అనర్హుడని నా అభిప్రాయం. మరి మీ అభిప్రాయమేంటిరా.!

శిష్య2 : నిజమే మిత్రమా!

శ్యామ : ఆశ్రమానికి ఉత్తర పీఠాధిపతిగా శ్యామసుందరుణ్ణి అంటే నన్ను సుధీంధ్రుడు ప్రకటించటంలోని ఆంతర్యమేంటిరా?

శిష్య1 : గురువుగారి కన్నా నీవే యోగ్యుడివని ఆయనే ఒప్పుకున్నాడు మిత్రమా.!

శ్యామ : వేంకటనాథునికి ఈ ఆశ్రమం నుండి పోగాలం దాపురించింది. అందుకే వాడి తెలివి మితిమీరి నా అంతటి వాడితోనే వాదనకు దిగుతున్నాడు. రానున్న కాలంలో కానున్న పీఠాధిపతిగా ఆదేశిస్తున్నా... నేటి నుండి వెంకటనాథునితో ఎవ్వరూ మాట్లాడరాదు. ఈ విషయాన్ని కొత్త, పాత విద్యార్థులకు నామాటగా తెలియజెప్పండి.

(శిష్య 1,2 ఇద్దరూ భయపడుతూ తలలు ఊపుతారు. వారిద్దరినీ ప్రేమతో దగ్గరకు తీసుకుంటాడు.)

భయపడకండి మీ ఇరువురినీ నా అంతరంగికులుగా అనుమతిస్తాను. అంతరంగికులారా! శత్రువు వేంకటనాథుడు ఏమి చేస్తున్నాడు.

శిష్య1 : సుధీంద్రుడి ఆనతి మేరకు పిచ్చిరాతలు రాసుకుంటున్నాడు.

శిష్య2 : రాసుకుంటాడురా! సరైన భాష్యం దొరకక నెత్తినేలకేసి జుట్టు ఊడిందాకా రాసుకుంటూనే వుంటాడు.

శ్యామ : భాష్యం దొరకటం వాడివల్ల కాదు.

శిష్య2 : ఒకవేళ అయితే..

శ్యామ : తప్పని వాదిస్తా..!

శిష్య1 : మరి ఒప్పో

శ్యామ : నోరు మూసుకుపదండి.. (అంతా లోనికి వెళతారు)

(వేంకటనాథుడు ఒక స్పాట్‌కింద రాసుకుంటుంటాడు. మిత్రులు ముగ్గురూ గురకపెట్టి నిద్రపోతుంటారు. బ్యాక్‌డ్రాప్‌లో వేదం మ్యూజిక్ వినిపిస్తుంటుంది. )

వేంక : ఆవె. విష్ణుమంత్రమనక విశ్రాంతి గొనువారు, (హంసధ్వని)
మూర్ఛనున్న జనులు, మూర్ఖజనులు,
గర్భవాసశిశువు, కాలగర్భమృతుండు
పాపులనగ పుడమి పరగుచంద్రు ॥

(కొంతసేపటికి వేంకటనాథుడు నిద్రిస్తాడు. సుధీంద్రుడు అక్కడికి వస్తాడు. శిష్యులు నిద్రిస్తుండ టాన్ని చూస్తాడు. చలికి వణుకుతున్న వెంకటనాథుని గమనిస్తాడు. ప్రక్కనే పెట్టుకున్న తాళపత్ర ప్రతిని చేతిలోకి తీసుకొని చదువుతుంటాడు.)

సుధీ : సమస్త పాపములను పరిహరించు వైష్ణవ దీక్షను ఎవరు స్వీకరించరో వారు గర్భములో ఉన్నవానిలా, చచ్చినవానిలా, మూర్ఛపొందినవానిలా ఎటువంటి కర్మలను ఆచరించుటకు అధికారులు కాజాలరు. ఇది నిశ్చయం. ఆహాఁ! వేంకటనాథా.. నీ వివరణ అనుపమానం. నీకేమిచ్చి సత్కరించవలెను..

(అని ఒక నిమిషం ఆలోచించి తన ఒంటిపై కప్పుకున్న శాలువాను తీసి వేంకటనాథునిమీద కప్పుతాడు.)

(ఇక్కడ స్పాట్‌లైట్ ఆఫ్ అవుతుంది. మళ్ళీ ఆన్ అవుతుంది. షాడో వర్క్ స్టార్ట్ అవుతుంది. భజన బృందం వెళుతుంటుంది)

పాట: రాధే గోవింద కృష్ణ, రాధే గోపాలకృష్ణ ॥2॥ (పహిడి)
నందానందాన కృష్ణ, నవనీత చోర కృష్ణ
మందారోద్ధార కృష్ణ, మదన గోపాల కృష్ణ
పాహి గోవింద కృష్ణ, పాహి గోపాల కృష్ణ ॥2॥

శిష్య2 : అబ్బబ్బ పొద్దునే ఈ దిక్కుమాలిన నగర సంకీర్తనలొకటి. నిద్రపాడుచేస్తూ.. (అంటూ కళ్ళు నులుముకుంటూ లేస్తాడు. వెంకటనాథుడు శాలువా కప్పుకొని పడుకుని వుండటం చూసి శిష్య 1ని లేపుతూ.) ఒరే ..! ఒరేయ్ లేరా..!

శిష్య 1 : ఏంటిరా! నీగొడవ.. వాళ్ళ గొడవకి తోడు..

శిష్య 2 : అటు చూడు. వెంకటనాథుని ఒంటిమీద గురువులవారి శాలువా..

శిష్య1 : నిజమేరోయ్! శ్యామసుందరా..! లేవరా..! అటుచూడు.. వెంకటనాథుని ఒంటిమీద గురువులవారి శాలువా..!

శ్యామ : (ఉలిక్కిపడి లేస్తాడు) గురువులవారి శాలువానా.? అవును నిజమే..

శిష్య 2 : చూడు మిత్రమా! దొంగిలించిన వస్తువు ఎవడైనా దాచుకుంటాడు. వీడు మాత్రం ఏ భయమూ లేకుండా ఒంటిమీద కప్పుకున్నాడు.

శిష్య 1 : శ్యామ సుందరా! వెంకటనాథుని ఏదో చేస్తాను.. ఏదో చేస్తాను అంటుంటే ఏమో అనుకున్నాం. చివరికి వాడికోసం చోరివైతివన్నమాట.

శ్యామ : నేనా..

శిష్య 2 : కాక నేనా! అయినా నీకు కాక ఆ అవసరం ఎవరికి వుంది.

శ్యామ : నాకేం తెలుసు నన్నడుగుతావు.

శిష్య 1 : మరెవరిని అడగమంటావు. వెంకటనాథుడంటే మొదటినుండి నీకు సరిపడదు.

శిష్య 2 : నిన్నరాత్రికూడా అతనిని ఏదో చెయ్యాలన్నావ్.

శ్యామ : అంటే..?

శిష్య 1 : గురువులవారి శాలువా నేర్పుగా తస్కరించి...

శిష్య 2 : అది వెంకటనాథుని వద్ద పెట్టి.. దొంగగా చిత్రించి.

శ్యామ : నేనా.!

శిష్య 1 : నీవేనయ్యా! ఈ ఆశ్రమంనుంచి గెంటేయాలని ఎత్తుగడ వేశావు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1482**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1482**

* * *